క్లుప్తంగా

జడ్జిలకు ఘన వీడ్కోలు

మార్కాపురం టౌన్: మార్కాపురం కోర్టు సముదాయంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పలువురు జడ్జీలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన సందర్భంగా సోమవారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. తమకు సహకరించిన న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి టి.రాజవెంకటాద్రి, సీనియర్ సివిల్ జడ్జి రమేష్నాయుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలి

కొనకనమిట్ల: గ్రామాల్లో సమస్యలపై మహిళా పోలీసులు దృష్టి సారించాలని ఎస్సై దీపిక సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఫిర్యాదుదారుల సమస్యలపై స్టేషన్కు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

మహిళా రైతు సంఘాలతో బహుళ ప్రయోజనాలు

పొదిలి రూరల్: మహిళా రైతు సంఘాల ఏర్పాటుతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ఏఓ ఎస్కే జైనులాబ్దిన్ పేర్కొన్నారు. సోమవారం కొండాయపాలెం ఆర్బీకేలో రైతు మహిళా సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ.. అన్ని ఆర్బీకేల పరిధిలో వ్యవసాయ శాఖ, వైఎస్సార్ కేపీ ఆధ్వర్యంలో రైతు మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంఘంలో 12 నుంచి 18 మంది సభ్యులు ఉంటారని పేర్కొన్నారు. పొదిలి మండలంలో ఇప్పటికే 65 మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా రైతులకు ఆర్థిక చేయూతనివ్వడమే సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఏపీఎం మాణిక్యరావు, వీఏఏలే, రైతులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు సొసైటీని అభివృద్ధి చేస్తా

పుల్లలచెరువు: పుల్లలచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూతన చైర్మన్ ఆలవాల గాలిరెడ్డి అన్నారు. సోమవారం సీఎస్సీఎస్ కార్యాలయంలో చైర్మన్గా గాలిరెడ్డి, డైరెక్టర్లుగా జానకిరఘు, వెంకట్రావు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ లాజర్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ రాములు, మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధన మహోత్సవం

కంభం: మండల కేంద్రంలో త్యాగరాజ ఆరాధన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మనోజ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. నాయీబ్రాహ్మణులు కామూరి రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. త్యాగరాజ స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రమణారెడ్డి మాట్లాడుతూ త్యాగరాజు గొప్ప సంగీత కళాకారుడని, ఆయన్ను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని కొనియాడారు. నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉచితంగా బ్యాటరీ ట్రైసైకిళ్లు

మార్కాపురం: మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్ చైర్లను విశాఖపట్నంలోని ఓ సంస్థ ద్వారా ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశామని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న విశాఖలో నిర్వహించే కార్యక్రమంలో వీటిని అందిస్తామని ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25వ తేదీలోగా 73829 12753ను సంప్రదించాలని కోరారు.

కిడ్నీ బాధితుడికి సాయం

మార్కాపురం: మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితుడికి సోమవారం ఆర్థికసాయం అందజేశారు. శివాలయం బజారులో నివాసం ఉంటున్న సముద్రాల హరికి డయాలసిస్ నిమిత్తం సంస్థ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి రూ.8 వేలు, సభ్యులు రామడుగు రమేష్, పీవీ కృష్ణారావు రూ.వెయ్యి చొప్పున అందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు: మండలంలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3.30 గంటల వరకు కొమరోలు సబ్స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మరమ్మతుల కారణంగా విద్యుత్ను నిలిపేస్తున్నామని, ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

కంభం: ఇటీవల వీచిన బలమైన ఈదురుగాలుల కారణంగా కంభం, బేస్తవారిపేట మండలాల్లోని చిన్న కంభం, సోమవారిపేట, పందిళ్లపల్లె, కంభం, పోరుమామిళ్లపల్లెల్లో దెబ్బతిన్న అరటి, బొప్పాయి పంటలను ఉద్యాన శాఖాధికారి శ్వేత సోమవారం పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు ఆమె తెలిపారు.

పేదలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

- 98వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా
- మండుటెండలోనూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ప్రజాప్రతినిధి


మహిళకు బుక్లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అండగా ఉన్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన 98వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే అన్నా పట్టణంలోని పురవీధుల్లో గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు ఆయన మండుటెండలో సైతం పర్యటించారు. ఎమ్మెల్యే రాంబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 2024లో కూడా సీఎం జగనే అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సీఎంగా జగన్మోహన్రెడ్డి అన్ని వర్గాల వారికి నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు. ప్ర కులమతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి వైఎస్సార్ సీపీ పాలనలో ఆర్థిక భరోసా కల్పించినట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకట నాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీలు షేక్ సుభానీ, తిరుమలరాజు, సర్పంచ్లు హటేల్ పీరా, శశికళ, రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గోరంట్లయ్య, చిన్న సుబ్బరాయుడు, రమణయ్య, బాదం వేణుగోపాల్, గజ్జలకొండ సుబ్బయ్య పాల్గొన్నారు.

నవరత్నాలతో నవ శకానికి నాంది

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: నవరత్నాలు పథకాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నవశకానికి నాంది పలికారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం చెన్నారెడ్డిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి, కరపత్రాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే భేదం చూపకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్కే దక్కుతుందన్నారు. పశ్చిమ ప్రకాశం వరప్రదాయిని అయిన వెలిగొండ ప్రాజెక్టును సీఎం అక్టోబర్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.1525 కోట్లతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మీరాసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిరా హనుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కె.సుజాత, సర్పంచ్ మురారి సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు కుందురు సత్యనారాయణరెడ్డి, ఏవీ నారాయణరెడ్డి, జ యరామిరెడ్డి, సీహెచ్ సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సర్పంచ్లు ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, శికామణి, రామిరెడ్డి, కాశయ్య, బాలసుబ్బమ్మ, నవ్వారమణయ్య, కోఆప్షన్ సభ్యుడు అక్బర్అలీ, ఎంపీటీసీలు తిరుపతిరెడ్డి, పార్వతి రమేష్రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, కొండారెడ్డి, భాస్కర్రెడ్డి, శేషయ్య, బాబురెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నల్లగుంట్ల సర్పంచ్ నాగలక్ష్మి


జేసీ నుంచి అవార్డు అందుకుంటున్న అక్కచెరువు సర్పంచ్ భాగ్యలక్ష్మి


అవార్డు అందుకుంటున్న సర్పంచ్ వెంకటేశ్వరు

తాళ్లూరు: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతోందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని సందేశం ఇచ్చారు. ఎంపీడీఓ వజ్జా శ్రీనివాసరావు, ఈఓఆర్డీ ఎస్యూ ప్రసన్నకుమార్లు మాట్లాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛ దూతలను సన్మానించారు. కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, తాళ్లూరు, బొద్దికూరపాడు, మల్కాపురం, మన్నేపల్లి, తూర్పుగంగవరం, వెలుగువారిపాలెం, తురకపాలెం, లక్కవరం, బెల్లంకొండవారిపాలెం సర్పంచిలు మేకల చార్లేస్ సర్జన్, మందా శ్యామ్సన్, వలి, వెంకటేశ్వరరెడ్డి, నాగమణి, ముచ్చుమారి కోటేశ్వరమ్మ, వరలక్ష్మి, పీఎస్ శ్రీకాంత్రెడ్డి పాల్గొన్నారు.

ముండ్లమూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం ఎంపీడీఓ కుసుమకుమారి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక చొరవ కనబరిచిన పలువురు కార్యదర్శులు, సర్పంచ్లకు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు తాతపూడి రత్నరాజు, ఈఓఆర్డీ ఓబులేశు పాల్గొన్నారు.

దర్శి: మండలంలో పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమకుమారి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, ఈఓఆర్డీ శోభన్బాబు, సర్పంచ్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

పొదిలి రూరల్: గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీడీఓ పి. శ్రీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం పొదిలి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. పాములపాడు, తుమ్మగుంట, సూదనగుంట, మూగచింతల, ఉప్పలపాడు పంచాయతీలకు ఎంపీడీఓ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

కొనకనమిట్ల: సుపరిపాలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడారు. జిల్లా ఉత్తమ పంచాయతీ పురస్కారాన్ని అందుకున్న కొనకనమిట్ల సర్పంచ్ శిగినం లక్ష్మీతిరుపతమ్మను, అధికారులను అభినందించారు. తొలుత కొనకనమిట్ల సచివాయలంలో ఎంపీడీఓ జనార్దన్, కార్యదర్శి కె.రాజకుమారి ఆధ్వర్యంలో క్లాప్మిత్రలను ఘనంగా సన్మానించారు.

మార్కాపురం: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని 7 పంచాయతీలకు మండల స్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కాయి. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తూర్పుపల్లి, పడమటిపల్లి, గజ్జలకొండ, నాయుడుపల్లి, బొందలపాడు, రామచంద్రపురం, బొడపాడు సర్పంచ్లకు అధికారులు, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అవార్డులు అందజేశారు. ఎంపీపీ అరుణచెంచిరెడ్డి, డీఎల్డీఓ సాయి కుమార్, ఈఓఆర్డీ మోహన్రెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని ఎంపీపీ గుమ్మా పద్మజ కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో సచివాలయాలను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యమన్నారు. దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధేనని అన్నారు. ఈ సందర్భంగా పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారికను దుశ్శాలువాలతో ఆమె సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాసరరెడ్డి, పంచాయతీ ఈవో మోహనరావు, అధికారులు, పలు గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీగా ఎన్నికై కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న నల్లగుంట్ల సర్పంచ్ మొద్దు నాగలక్ష్మిని అభినందించారు.

పుల్లలచెరువు: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించి పంచాయతీరాజ్ దినోత్సవ ప్రత్యేకతను సభ్యులు, ప్రజలకు వివరించారు. స్థానిక పరిపాలనతో పల్లెలు అభివృద్ధి చెందుతాయన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని చెప్పారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేసి శాలువాలతో వారిని సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దాసు, వైఎస్సార్ సీపీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాములు, నాయకులు జానకిరఘు, పయ్యావుల ప్రసాద్, వీఆర్వో వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎస్డీజీ గోల్స్ కార్య క్రమంలో ప్రతిభ కనబరిచిన సర్పంచ్లు, ఎంపీటీసీలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండలంలోని కొంగలవీడులో సర్పంచి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ ఆకుల రంగనాయకులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రెండు పంచాయతీలకు అవార్డులు

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడు, ఎంపీ చెరువు పంచాయతీలకు అవార్డులు దక్కాయి. పూసలపాడు పంచాయతీలో పూర్తి స్థాయిలో నీటి సరఫరాపై జిల్లా స్థాయిలో తృతీయ, ఎంపీ చెరువు గ్రామ పంచాయతీకి ఆరోగ్య విభాగంలో తృతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయి. ఒంగోలులో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవంలో కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా సర్పంచ్లు మొగుళ్లూరి వెంకటేశ్వర్లు, తాళ్ల అరుణలు అవార్డులు అందుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు రమేష్బాబు, రంగస్వామిలను గ్రామస్తులు అభినందించారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చేసిన వారి రక్తం ఆపదలో ఉన్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన 45 మంది రక్తదాతలను ఎమ్మెల్యే అన్నా రాంబాబు శాలువాతో సత్కరించి అభినందించి పండ్లు అందచేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీలు షేక్ సుభానీ, తిరుమలరాజు, సర్పంచ్లు హటేల్ పీరా, దండు శశికళ, వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్రెడ్డి, బాదం వేణుగోపాల్, రమణయ్య, గోరంట్లయ్య, డాక్టర్ సూరిబాబు, డాక్టర్ చైతన్యదీపక్, ఎంఈవో వెంకటేశ్వర్లు, విద్యుత్శాఖ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ అపూర్వ ఆదరణ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాష్ట్రంలోని 1.65 కోట్ల కుటుంబాల్లో జగనన్న సైన్యం ఇప్పటి వరకు కోటి కుటుంబాలను కలవగా 79 లక్షల మంది వైఎస్సార్ సీపీకి స్వచ్ఛందంగా మద్దతు పలికారంటే ప్రజాదరణ ఎలా ఉందో తెలుస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులు ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారన్నారు. పీపుల్స్ సర్వే ఈ నెల 29 వరకు కొనసాగుతుందని, అదే రోజున నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫలితాలను పార్టీ ప్రకటిస్తుందని చెప్పారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల ఇబ్బందులు తొలగాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్ అద్భుత పాలన అందిస్తున్నారన్నారు. విలేకర్ల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎల్పీ యాదవ్, కౌన్సిలర్లు, పార్టీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మన పంచాయతీలను మనమే అభివృద్ధి చేసుకుందాం


మాట్లాడుతున్న ఎంపీపీ ఉషామురళి

దొనకొండ: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే మన పంచాయతీలను మనమే అభివృద్ధి చేసుకోవచ్చని ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ అధికారులు ఎవరి పని వారు చేసుకుంటూ పోతే వారి విధులకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. గ్రామాల్లో వేసవిని దృష్టిలో పెట్టుకుని నీరు లేని గ్రామాలను గుర్తించి అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించి నీరు సరఫరా చేయాలని ఎంపీపీ ఆదేశించారు. అన్ని గ్రామాల్లో నాడు నేడు పనులు సాగుతున్నాయని, ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమస్య లేకుండా పనులు చేస్తున్నామని, జూన్లో పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలల్లో అదనపు తరగతి గదులు పూర్తి చేస్తామని ఎంఈఓ ఎస్.సాంబశివరావు తెలిపారు. దొనకొండ ఈస్ట్ పాఠశాలను పునఃప్రారంభించాలని, అంగన్వాడీ సెంటర్కు స్థలం కేటాయించాలని కో ఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్ కోరారు. మల్లంపేట, కొచ్చెర్లకోట, సంగాపురం, దొనకొండ గ్రామాల్లో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు మరమ్మతులకు గురయ్యాయని, అంతేకాకుండా లో వోల్టేజీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామ సర్పంచ్లు కొంగలేటి గ్రేస్కుమారి దేవానంద్, వెంకటేశ్వర్లు, రాచగొర్ల మహేష్, పోలు కుమార్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఇన్చార్జి సబ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు వారంలో ఎస్టిమేషన్ తయారు చేసి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని సమావేశంలో తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ జెడ్పీటీసీ సభ్యుడు మురికిపూడి సుధాకర్, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్


కొండాయపాలెం సచివాలయానికి దాత అందజేసిన వాటర్ కూలర్

దొనకొండ: వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు చాలా మంచివని తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రయాణికులకు మంచి నీటి దాహం తీర్చేందుకు ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, తహసీల్దార్ కాలే వెంకటేశ్వరరావులు చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. దాత ప్రభుదాసును సేవలు కొనియాడారు. రైల్వే వైద్యాధికారి ఎం.ప్రకాష్, ఎస్ఐ సైదుబాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ గఫార్, ఎంపీటీసీ గుంటు అజయ్, ఆనంద్, దయాకర్ పాల్గొన్నారు.

సానికవరంలో చలివేంద్రం ప్రారంభం

పెద్దారవీడు: మండలంలోని సానికవరం బస్టాండ్లో ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ పోలెబోయిన సుబ్బారావు ఆధ్వర్యంలో అతని తండ్రి, భార్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రోజబాబు సోమవారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నాగవీరయ్య, గ్రామస్తులు గుంటక యోగిరెడ్డి, రమణారెడ్డి, విజయభాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

సచివాలయానికి వాటర్ కూలర్

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని కొండాయపాలెం గ్రామ సచివాలయానికి మూగచింతలకు చెందిన అంబటి శ్రీనివాసరెడ్డి రూ.20 వేల విలువైన వాటర్ కూలర్ను సోమవారం అందజేశారు. దాతకు సచివాలయ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రాలు ఏర్పాటు

కొనకనమిట్ల: వేసవి దృష్ట్యా గ్రామ సచివాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ రావూరి జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం గొట్లగట్టు సచివాలయం వద్ద సర్పంచ్ సుఖ్దేవ్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ చలివేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే చినమనగుండం బస్టాండ్ సెంటర్లో ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

సంక్షిప్తంగా

వలంటీర్లు సక్రమంగా పనిచేయాలి

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు, చినారికట్ల, కాట్రగుంట, పెదారికట్ల, రేగుమానిపల్లి, నాగంపల్లి, మునగపాడులో వలంటీర్ పోస్టుల ఖాళీలు భర్తీ చేశామని ఎంపీడీఓ జనార్దన్ తెలిపారు. వలంటీర్లు సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

పాస్టర్ల సొసైటీ ఎన్నిక

దర్శి: దర్శి రీజియన్ గ్రేస్ పాస్టర్స్ డెవలప్మెంట్ సొసైటీ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక సోమవారం ఉదయం స్థానిక సీయోను ప్రార్థన మందిరం ఆవరణలో ఏకగ్రీవంగా జరిగింది. కమిటీ ఎన్నికకు అధ్యక్షుడిగా తాతపూడి ఇమ్మానుయేల్ వ్యవహరించారు. ఐదు మండలాల నుంచి 220 మంది పాస్టర్స్ హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గుంటూరు కృపానందం, ఉపాధ్యక్షులుగా నతానియేలు, ఏసుదాసు, ప్రధాన కార్యదర్శిగా నగరికంటి ఏసన్న, ట్రెజరర్గా మేడికొండ ఇస్సాకు, గౌరవ అధ్యక్షులుగా లివింగ్ స్టన్, ఆలూరి రమేష్, గౌరవ సలహాదారుగా తాతిపూడి ఇమ్మానియేల్, కోలా సంతోష్కుమార్, జన్నీ కిషోర్, కార్యవర్గసభ్యులుగా మరో 12 మందిని ఎన్నుకున్నారు. దైవసేవకులు ఆర్కే చింతపల్లి దైవవర్తమానం అందించారు. అనంతరం ఐదు మండలాల పాస్టర్స్ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కురిచేడు: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లో శనగల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ ప్రెసిడెంట్ మర్రి సుబ్రహ్మణ్యం సోమవారం ప్రారంభించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.5335 ఇస్తున్నట్లు చెప్పారు. మండలంలో శనగ పండించిన రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని కోరారు. రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రంలో సీఎం యాప్లో రిజిస్టర్ చేసుకోవాలని వ్యవసాయాధికారి ప్రకాష్రావు తెలిపారు. సర్పంచ్ కేశనపల్లి కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్లు పత్తి సుబ్బయ్య, బొందలపాటి దానం, సొసైటీ సిబ్బంది గూడిరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలు కొలిక్కి..

ముండ్లమూరు: గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికే రీ సర్వే చేస్తున్నట్లు తహసీల్దార్ నయీం అహ్మద్ అన్నారు. మండలంలోని భట్లపల్లి, భీమవరం, చింతలపూడి, కొమ్మవరం, ముండ్లమూరు, వేముల, వేములబండ గ్రామాల్లో సోమవారం రీ సర్వే గ్రామ సభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రీసర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి సహకరించాలన్నారు. అభ్యంతరాలు ఉన్నవారు ముందుగా తగిన ఆధారాలతో సమాచారం అందజేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్వే డీటీ రవికాంత్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

వేడుకగా చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్లలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతీ సమేత రాజనగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. స్వామి వారి ఉత్సవం సోమవారం వేడుకగా సాగింది. ఉభయదాతలుగా, రుద్ర మండపం కార్యానిర్వాహకులుగా బాపతి, పాపన కుటుంబాలకు చెందిన దంపతులు వ్యవహరించారు. మే 3వ తేదీతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

తాళ్లూరు ఐసీడీఎస్ కార్యాలయం దర్శికి మార్పు..

తాళ్లూరు: ఐసీడీఎస్ ప్రాజెక్టు పునర్విభజనలో భాగంగా తాళ్లూరు ప్రాజెక్టును దర్శి పట్టణానికి మార్చినట్లు సీడీపీఓ సీహెచ్ భారతి తెలిపారు. పట్టణంలోని కురిచేడు రోడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్లో వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ పక్కన మార్చినట్లు చెప్పారు. తాళ్లూరులో ప్రాజెక్టు కార్యాలయాన్ని కూడా తమ శాఖలో జరుగు పలు సమావేశాలకు, స్టాకు పాయింట్గా వినియోగించుకోనున్నట్లు తెలిపారు. దర్శిలో సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సీడీపీఓ సీహెచ్ భారతి, ఏసీడీపీఓ అంజమ్మతో పాటు సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు సందర్శించారు.